క్లుప్తంగా

నేడు బండలాగుడు పోటీలు

కమలాపురం : పట్టణంలో వెలసిన శ్రీహజరత్ అబ్దుల్ గఫార్ షా ఖాద్రి ఉరుసు మహోత్సవాలను పురస్కరించుకుని దర్గా మైదానంలో శుక్రవారం బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాల దంతాల ఎద్దులచే బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాల్గవ బహుమతులు రూ.50వేలు, రూ.30 వేలు, రూ.20వేలు, రూ.10వేలు నగదు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొన దలిచిన వారు దర్గా-ఏ-గఫారియా ఆఫీసులో లేదా 97011 23459, 81219 96786 నెంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వేంపల్లె : అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం స్థానిక సచివాలయం-5 పరిధిలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. నేటి నుంచి సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలలో భాగంగా లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీగాయత్రి, మండల ఉపాధ్యక్షుడు బాబా షరీఫ్, ఎంపీటీసీలు చంద్రశేఖర్, హబీబుల్లా, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలి

చింతకొమ్మదిన్నె : విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలని జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రాభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని జె.కొత్తపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి మాట్లాడారు. విద్యార్థులు రెగ్యులర్ పాఠ్యపుస్తకాలే కాకుండా సమాజం గురించి చదవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్‌కుమార్, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'మా భవిష్యత్ నువ్వే జగనన్న' కార్యక్రమం

పులివెందుల టౌన్ : పట్టణంలోని ప్రశాంతినగర్ సచివాలయ పరిధిలో శుక్రవారం »మా భవిష్యత్ నువ్వే జగనన్న« కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ పార్టీ వర్గాలు తెలిపాయి. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సారథ్యంలో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మొదలవుతుందని.. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, రాష్ట్ర డైరెక్టర్లు, మహిళా కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొనాలన్నారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వేంపల్లె : వేసవి దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వృషభాచలేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ కె.వెంకటేష్ తెలిపారు. గురువారం స్థానిక వృషభాచలేశ్వరస్వామి దేవస్థానం అనుసంధానమైన వెంకటేశ్వరస్వామి ఆలయ వాణిజ్య సముదాయం పక్కన ఆలయ ఈఓ శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు హరిప్రవీణ్, అచ్యుత్ నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

పులివెందుల టౌన్ : పట్టణంలోని స్థానిక పెన్షనర్ల భవనంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిటైర్డు ఏడీ అశ్వర్థనారాయణ ఆర్థిక సహకారంతో గురువారం క్షయవ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డీవీ కొండారెడ్డి, సంస్థ ప్రతినిధులు, టీబీ నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రిలో వృద్ధుడు మృతి



మృతి చెందిన వృద్ధుడు

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడు. అనారోగ్యంగా అతన్ని గత నెల 23న ఆస్పత్రిలోని ఎంఎం 2 వార్డులో చేర్పించారు. చికిత్స పొందుతున్న అతను గురువారం మృతి చెందాడు. అడ్మిషన్ రిజిష్టర్‌లో అతని పేరు మహబూబ్‌హుస్సేన్ (53), ఎర్రగుంట్ల అని ఉందని సిబ్బంది తెలిపారు. అయితే అతని బంధువులు ఎవరూ రాకపోవడంతో మృతదేహాన్ని మార్చురీలో ఉంచారు. మృతుని కుటుంబ సభ్యులు ఆస్పత్రిలోని సూపరింటెండెంట్ కార్యాలయంలో సంప్రదించాలని సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్‌బాబు తెలిపారు.

మహిళాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

- 2024 ఎన్నికల్లో 87శాతం ఓట్లతో వైఎస్ జగన్ తిరిగి అధికారంలోకి వస్తాడు
- వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



డ్వాక్రా మహిళలకు మెగా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : మహిళాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా వారోత్సవాలలో ఆయన సీకేదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డితో కలసి పాల్గొని మాట్లాడారు. 2024 ఎన్నికల్లో 87శాతం ఓట్లతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి అధికారంలోకి రావడం తథ్యం అని ఆయన జోస్యం చెప్పారు. రాష్ట్రంలో 87శాతం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. 2012లో చంద్రబాబు పాదయాత్ర చేపట్టి డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని, మీరంతా రుణాలు చెల్లించవద్దని ప్రచారం చేశాడన్నారు. 2014లో అధికారం చేపట్టే నాటికి డ్వాక్రా రుణాలు రూ.14వేల కోట్లుండేదన్నారు. చంద్రబాబు మాట తప్పి రుణాలు మాఫీ చేయకపోవడంతో అది వడ్డీతో కలిపి 2019 నాటికి రూ.28వేల కోట్లకు పెరిగిందన్నారు. చంద్రబాబు రుణాలు రద్దు చేయకపోతే కడపలోని తన హోటల్ అమ్మి అయినా సరే డ్వాక్రా, బంగారు రుణాలు మాఫీ చేస్తానని స్థానిక నాయకుడు అన్నాడని, ఆయన హోటల్ అమ్మకం ఎంత వరకు వచ్చిందని ప్రశ్నించాలన్నారు. జగనన్న మహిళలు అభివృద్ధి చెందితేనే వారి కుటుంబం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని గ్రహించి వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రవేశ పెట్టారని కొనియాడారు. నాలుగు విడతల్లో రూ.25,600 కోట్లు నిధులను మహిళల ఖాతాలకు జమ చేస్తున్నారన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రూ.6,53,29,911 మెగా చెక్కును ఎమ్మెల్యే అందజేసి జగనన్న చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, ఎంపీపీ గండి భారతి, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మార్పురి మేరీ, మండల తహసీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీఓ చలపతి, మండల స్పెషలాఫీసర్ నరసింహారెడ్డి, కమిషనర్ రాజశేఖర్, వెలుగు ఏసీ రఘునాథరెడ్డి, ఏపీఎం అపర్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, చెన్నకేశవరెడ్డి, మహ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డి, గంగాధర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, నాగేంద్రారెడ్డి, చెన్నకేశవరెడ్డి, హిదాయత్, గఫార్, దేవదానం, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ప్రజలకు సురక్షిత నీరు అందించడమే లక్ష్యం



మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న వైఎస్ భాస్కర్‌రెడ్డి

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని మోట్నూతలపల్లె, కొత్తపల్లె గ్రామాల్లో పాడా నిధుల కింద ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్లను గురువారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గ్రామ ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యంగా పాడా నిధుల కింద రూ.7.80 లక్షలు వెచ్చించి వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు శుద్ధినీటిని అందించాలన్నదే వైఎస్సార్‌సీపీ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు కె.సౌజన్య, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బాలగంగిరెడ్డి, సూర్యనారాయణ, వేణుగోపాల్, జయకుమార్, అర్జున్, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయండి

పులివెందుల టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలక చేరువ చేయాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. గురువారం పట్టణంలోని శ్రీ కృష్ణదేవరాయ బలిజ సంఘ కార్యాలయంలో 7, 8 వార్డులకు సంబంధించిన గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాల గురించి సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు అవగాహన కల్పించారు. నేటి నుంచి 20వ తేదీవరకు ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకరావడం జరుగుతుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్, కౌన్సిలర్లు సలీమా, శైలజ, సచివాలయ కన్వీనర్లు పూజారి నవీన్, జగన్నాథం, జలీల్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఐటీఐ సాయి, జయప్రకాష్, శేషుకుమార్, ఆంజనేయులు, రమాదేవి, గృహసారథులు పాల్గొన్నారు.

పాడి పశువుల యూనిట్లు మంజూరు



పాడి పశువులతో ఏపీఎం జిలానీ, పశువైద్యాధికారి శశికళ, తదితరులు

వేముల : మండలంలోని కె.కె.కొట్టాల గ్రామానికి 12 పాడి పశువుల యూనిట్లు మంజూరయ్యాయని ఏపీఎం జిలానీ తెలిపారు. గ్రామంలో కొనుగోలు చేసిన పాడి పశువులను గురువారం పశువైద్యాధికారి శశికళతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. డీసీసీ బ్యాంక్ ద్వారా ఒక్కో యూనిట్‌కు రూ.80వేల చొప్పున రుణం లబ్ధిదారులకు ఇచ్చామన్నారు. పాడి పశువులను అనంతపురం జిల్లాలోని ముదిగుబ్బ మండలం మరతాడు గ్రామంలో కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించామన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ప్రార్థనలు

కడప కల్చరల్ : గుడ్‌ఫ్రైడే కార్యక్రమాలు గురువారం నుంచే ప్రారంభమయ్యాయి. ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా మరియాపురంలోని క్యాథడ్రల్ చర్చి ఆవరణలో ఫాదర్ రాజా 12 మంది శిష్యుల పాదాలను కడిగారు. ఏసుక్రీస్తు తన శిష్యుల పాదాలను కడిగిన ఘట్టాన్ని గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు. కడప నగరం రైల్వే స్టేషన్ వద్దగల ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో కడరాత్రి భోజన ప్రత్యేక దివ్యబలి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ క్షేత్రం డైరెక్టర్ ఫాదర్ పి.అబ్రహం 12 మంది శిష్యుల పాదాలను కడిగారు. ఈ సందర్భంగా ఫాదర్ అబ్రహం మాట్లాడుతూ సమాజానికి సేవకుడిలా పనిచేసిన వారే నిజమైన నాయకుడన్నారు. తనను తాను తగ్గించుకునువాడే హెచ్చింపబడతాడని ఆయన తెలిపాడన్నారు. నాయకుడన్న వాడు క్రీస్తు ప్రభువు నుంచి నాయకత్వ లక్షణాలను నేర్చుకోవాలన్నారు.

ప్రతి గడపకూ వైద్యం అందాలన్నదే సీఎం ధ్యేయం

ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి



మారెళ్లమడక సచివాలయం వద్ద 104 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి



దొమ్మరనంద్యాలలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చక్రాయపేట : పేద, ధనిక అన్న తారతమ్యం లేకుండా ప్రతి గడపకు ప్రభుత్వ వైద్యం ఉచితంగా అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయం అని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని మారెళ్లమడక గ్రామ సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో పాటు 104 వాహనాన్ని జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీబాలకృష్ణలతో కలసి ప్రారంభించి మాట్లాడారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో 104 వాహణంతో పాటు వైద్యుడు, సిబ్బంది ప్రణాళిక ప్రకారం ప్రతి రోజు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వైద్యం అందిస్తారన్నారు. మొత్తం 29 రకాలకు సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేస్తారని, ఇందులో 67 రకాల మందులు కూడా ఉంటాయని, వాటిని అవస రమైన వారి ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే 14 రకాల రక్త పరీక్షలు కూడా చేస్తారన్నారు. ఈ కార్యక్రమం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రతి వ్యక్తి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే కార్పొరేట్ ఆస్పత్రులకు వెల్లాల్సిన అవసరం ఉండదన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సుధాకర్, తహసీల్దారు రాజసింహనరేంద్ర, ఎంపీడీఓ శివారెడ్డి, చక్రాయపేట, సురభి వైద్యులు శ్రీవాణి, స్వర్ణలత, శివప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ నరేష్, మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి, గండి పాలకమండలి సభ్యుడు రామాంజులరెడ్డి, సర్పంచ్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వైద్యసేవలు

మైలవరం (జమ్మలమడుగు రూరల్) : ఇక నుంచి ప్రజల వద్దకే వైద్య సేవలు వాస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం మైలవరం మండల పరిధిలోని దొమ్మరనంద్యాల గ్రామంలో ఆయన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రితో కలసి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ వైద్యులు తమకు కేటాయించిన గ్రామానికి నెలలో రెండుసార్లు వెళ్లి రోగులకు సేవలు అందిస్తారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్ల పోస్టులు ఖాళీగా లేకుండా పూర్తి చేస్తామన్నారు. అందరికీ ఉచితంగా ఆధునిక వైద్యం అందించడమే జగనన్న ధ్యేయం అన్నారు. అనంతరం 104 నూతన వాహనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీఓ జి.శ్రీనివాసులు, డిప్యూటీ డీఎంహెచ్ఓ శాంతికళ, ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, మండల ఉపాధ్యక్ష్యుడు బి.రామయ్య, ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, శివగుర్విరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్ పోస్టర్ల ఆవిష్కరణ



వేములలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ, తదితరులు

వేముల : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం »మా నమ్మకం నువ్వే జగనన్న« కార్యక్రమం పోస్టర్లను జెడ్పీటీసీ కోగటం వెంకటబయపురెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి, పీసీబీ డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డిలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ వజ్రా రవీంద్రారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మండి మా పీరా, మాజీ ఎంపీటీసీ మల్‌రెడ్డి, సర్పంచ్ రంగనాథం, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, నాగమల్లారెడ్డి, మహేశ్వరరెడ్డి, బస్సు సుబ్బారెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

లింగాల : స్థానిక వైసీపీ కార్యాలయంలో గురువారం జగనన్నే మా భవిష్యత్ పోస్టర్లను వైస్సార్‌సీపీ నాయకులు ప్రారంభించారు. శుక్రవారం నుంచి మండలంలోని ప్రతి గ్రామంలో గృహ సారథులు, కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని మండల నాయకులు బాబురెడ్డి తెలిపారు. గృహ సారథులకు కేటాయించిన 50 ఇళ్లకు సంబంధించిన స్టిక్కర్లు, వాల్ పోస్టర్లు, సెల్ స్టిక్కర్లు, బ్యాడ్జులను అందజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్మా రమేష్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్లు సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, గండి క్షేత్ర కమిటీ మెంబర్ అంకాల్‌రెడ్డి, లింగాల సింగిల్ విండో అధ్యక్షుడు ఎ.వి.శ్రీనివాసరెడ్డి, సర్పంచులు మల్లికేశ్వరరెడ్డి, నాగేంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, రఫీ, ఇప్పట్ల గ్రామ ఉప సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు మధుసూదన్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, బాబాహుస్సేన్, శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, హేమావతిరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, కాటేశ్వరయ్య, కొండప్ప, వెంగల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో గురువారం మా భవిష్యత్ నువే జగనన్న అనే కార్యక్రమ పోస్టర్లను వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, శేఖరరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, వెలుగోటి చంద్రశేఖరరెడ్డి, రామకృష్ణారెడ్డి, మహేశ్వరరెడ్డి, హైటెక్ రవి, కరుణాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాబురెడ్డి, బషీర్, రవీంద్రారెడ్డి, ప్రహ్లాదారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి, ఖలీల్, ద్వారకనాథరెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం

పులివెందుల టౌన్ : వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదామని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కోరారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్‌లు హాజరై మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేద్దామన్నారు. ఈనెల 7వ తేదీనుంచి 14 రోజులపాటు నిర్వహిస్తున్న 'జగనన్నే మా భవిష్యత్.. నువ్వే మా నమ్మకం జగనన్న' అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, కోడి రమణలు మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అలాగే ప్లాస్టిక్ నివారణ, స్వచ్ఛ భారత్, తాగునీటి వృథా తదితర వాటిపై చర్చించారు. ప్రతి కౌన్సిలర్ ఆయా వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

కమలాపురం : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఏపీ ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కామనూరు ఆరోగ్యమాదిగ కోరారు. గురువారం ఆయన తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్నారు. వేసవి కాలంలో జరిగే పార్లమెంటు సమావేశాల్లో జస్టిస్ ఉషా మెహ్రా కమీషన్ నివేదిక ఆధారంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ఉదయం చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వి.ప్రతాప్‌రెడ్డి చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్దములు, చెవిలో కర్ణబేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వరపేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్‌ఫెక్షన్‌కు మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, తదితర వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే ఆసుపత్రిలో 24 గంటలు ఎండోస్కోపీ, కోలనోస్కోపీ పరీక్షలతోపాటు గ్యాస్ట్రబుల్ తీవ్రత తెలుసుకోవడం, చిన్నపిల్లలు నాణేలు, పిన్నులు, సూదులు, ముక్కలు మింగితే తీయడం జరుగుతుందని.. ఎసోఫజిల్ వెరిసెస్‌కు ఎండోస్కోనిక్ బాండిన చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 08568 286189, 99631 70177 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమపథకాలు



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మూలె సుధీర్ రెడ్డి

మైలవరం (జమ్మలమడుగు రూరల్) : జగనన్న ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమపథకాలు అందుతాయని ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం మైలవరం మండల పరిధిలోని కర్మలవారిపల్లె గ్రామంలో ఆయన గడపకు గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. జగనన్న ప్రభుత్వంలో పార్టీలకు, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, తనకు బాసటగా నిలవాలని ఆయన ప్రజలనుకోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, శివగుర్విరెడ్డి, చెన్నకేశవరెడ్డి, సర్పంచ్ జగదీశ్వరరెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

పులివెందుల టౌన్ : ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిల సౌజన్యంతో పట్టణ పరిధిలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద 4వ వార్డు కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్ దివంగత ఇసీ గంగిరెడ్డి మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అర్బన్ సీఐ రాజు మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి



సింహాద్రిపురంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటేశులు

పులివెందుల టౌన్ : జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి మెప్మా సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వార్డు సచివాలయ అడ్మిన్, వెల్ఫేర్ సెక్రటరీలకు ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగనన్న హౌసింగ్ కాలనీలో ఇళ్లు పొందిన లబ్ధిదారులతో కట్టించాల్సిన రూ.35వేల విషయమై వార్డు సచివాలయ అడ్మిన్, వెల్ఫేర్ సెక్రటరీలతో ఆయన చర్చించారు. సచివాలయాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను ఆయన పరిశీలించి ఎక్కువ మంది లబ్ధిదారులతో డబ్బులు కట్టించిన మెప్మా సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఆర్డీఓ వెంకటేశులు, తహసీల్దార్ మాధవకృష్ణారెడ్డి, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా..

సింహాద్రిపురం : నిర్ణీత గడువులోగా జగనన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని పులివెందుల ఆర్డీఓ వెంకటేశులు తెలిపారు. గురువారం ఆయన స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో ఇళ్ల నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడా రు. మండలంలోని జగనన్న కాలనీల్లో వివిధ దశలలో ఉన్న దాదాపు 300 ఇళ్లను గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో త్వరగా ఇళ్లు పూర్తి చేయడానికి మండల ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు, అధికారులకు సహకరించాలన్నారు. గురిజాల గ్రామంలోని అవధూత అప్పస్వామిని ఆర్డీఓ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీఓ కృష్ణమూర్తి, ఏపీఎం మంజునాథ, హౌ సింగ్ ఏఈ వాసుదేవారెడ్డి, ఆర్ఐ షేక్షావల్లి, వీఆర్ఓ రాజకుళ్లాయిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మహేశ్వరరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రాజబాబు, ఇంజనీర్ అసిస్టెంట్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని సాధించాలి..

ఎర్రగుంట్ల : ఇళ్ల నిర్మాణ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి వీరబ్రహ్మయ్య తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ సభా భవనంలో మండల, మున్సిపల్ పరిధిలలోని హౌసింగ్, సచివాలయ సెక్రటరీలతో ఆయ న సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంట్రాక్టర్ల కు రావాల్సిన బిల్లులను తొందరగా ఇప్పించి పను లు పర్యవేక్షణ చేయాలని సెక్రటరీలను, హౌసింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. పనులు త్వర గా చేపట్టాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ ఎ. నాగేశ్వరరావు, ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి, ము న్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్, హౌసింగ్ ఏఈ జ్యోతి, వెలుగు ఏపీఎం జగదీశ్వరీ, విద్యుత్ శాఖ ఏఈ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వేగం పెంచండి..

వేముల : మండల వ్యాప్తంగా పక్కాగృహాల నిర్మాణాలలో వేగం పెంచాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి కోరారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీటీసీ కోగటం వెంకటబయపురెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవిలతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకరావాలన్నారు. ఇళ్ల నిర్మాణాల విషయం సచివాలయాల వారీగా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకుంటా మని హామీ ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్లులేని నిరుపేదలను గుర్తించండి

లింగాల : మండలంలో ఇళ్లులేని నిరుపేదలను గుర్తించాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో పక్కాగృహాల నిర్మాణంపై మండలస్థాయి అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లా డారు. గతంలో పక్కా గృహాలు మంజూరైనప్పటికీ వారు ఇళ్లు నిర్మించుకోకుండా మిస్‌యూజ్ అయి ఉంటే అటువంటి వారిని గుర్తించాలన్నారు. కొత్తగా మంజూరైన పక్కాగృహాల లబ్ధిదారుల డీపీఆర్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. మండల స్పెషలాఫీసర్ మల్లికార్జున, ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహసీల్దార్ శేషారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి

వేంపల్లె : మండలంలోని జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఆయన ప్రజాప్రతినిధులు, వార్డు మెంబర్లకు సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జూన్ నెలాఖరులోగా ఇంటి నిర్మాణాలు చేసుకోలేకపోతే లబ్ధిదారులకు చేకూరే డబ్బులు అందవని తెలియజేయాలన్నారు. మండల స్పెషలాఫీసర్ రవీంద్రారెడ్డి, ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, హౌసింగ్ ఏఈ సుక్రమారెడ్డిలు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

చింతకొమ్మదిన్నె : మండలంలోని మూలవంక సమీపం రాయచోటి రోడ్డులోని రాజారాణి మహల్‌లో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీకేదిన్నె మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సీకేదిన్నె జెడ్పీటీసీ సభ్యులు పి.నరేన్ రామాంజులరెడ్డిలు హాజరు కానున్నారన్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.